कृषि एवं किसान कल्याण मंत्रालय
MINISTRY OF
AGRICULTURE AND
FARMERS WELFARE

सत्यमेव जयते

ग्रामीण विकास मंत्रालय
भारत सरकार
MINISTRY OF RURAL
DEVELOPMENT
GOVERNMENT OF INDIA

सत्यमेव जयते

# ద్రావణాలు- కషాయాలు

# ప్రకృతి వ్యవసాయం




నేషనల్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ అండ్ నేచురల్ ఫార్మింగ్

హాపూర్ రోడ్, కమలా నెహ్రూ నగర్, ఘజియాబాద్-2

☎ 0120-2764212, 2764906; ఫ్యాక్స్ 0120-2764901

ఇమెయిల్: nbdc@nic.in

# ప్రకృతి వ్యవసాయంలో ఏ ఉపకరణాలను ఉపయోగిస్తారు?

## బీజామృతం




### ఉపయోగించిన పదార్థాలు:

1. నీరు : 20 లీటర్లు
2. ఆవు పేడ : 5 కిలోలు
3. ఆవు మూత్రం : 5 లీటర్లు
4. సున్నం : 50 గ్రాములు
5. రైజోస్ఫియర్ మట్టి : గుప్పెడు

### బీజామృతం తయారి:

1. ఐదు కిలోల దేశీ ఆవు పేడను కాటన్ గుడ్డలో మూట కట్టండి.
2. బకెట్‌లో 20 లీటర్ల నీటిని తీసుకుని మూట కట్టిన 5 కిలోల ఆవు పేడను దీనిలో ముంచండి.
3. ఆవు పేడ సారం నీటిలోకి వచ్చేలా 12 నుండి 16 గంటల పాటు వదిలివేయండి.
4. ఒక లీటరు నీరు ఉన్న మరొక పాత్రలో 50 గ్రాముల సున్నం తీసుకోండి
5. ఇప్పుడు పైన పేర్కొన్న రెండు పదార్థాలను కలపండి మరియు అందులో గుప్పెడు రైజోస్ఫియర్ మట్టిని కలపండి.
6. దానిలో 5 లీటర్ల ఆవు మూత్రం వేసి 8–12 గంటల పాటు తయారుచేసిన ద్రావణాన్ని వదిలివేయండి.
7. ఇప్పుడు బీజామృతం విత్తనశుద్ధి కోసం సిద్ధంగా ఉంది.

### ఎలా ఉపయోగించాలి?

- ఏ విత్తనానికైనా బీజామృతంతో విత్తనశుద్ధి చేయవచ్చు, విత్తనాలకు పూట పూయండి, చేతితో కలపండి, నీడపట్టులో ఆరబెట్టి, విత్తడానికి ఉపయోగించండి. పప్పుధాన్యాల విత్తనాలకు సన్నని విత్తన పొరలు ఉంటాయి కనుక కొద్ది సమయం సున్నితంగా ముంచి నీడపట్టులో ఆరనివ్వండి.



### బీజామృతం ఉపయోగాలు:

- విత్తనాల సాధ్యతను పెంచుతుంది.
- విత్తనాల వల్ల వచ్చే వ్యాధులను నివారిస్తుంది.

# జీవామృతం




### ఉపయోగించిన పదార్థాలు:

| | | |
|---|---|---|
| 1. | నీరు | : 200 లీటర్లు |
| 2. | ఆవు పేడ | : 10 కిలోలు |
| 3. | ఆవు మూత్రం | : 10 లీటర్లు |
| 4. | బెల్లం | : 2 కిలోలు |
| 5. | పప్పుల పిండి | : 2 కిలోలు |
| 6. | రైజోస్పియర్ మట్టి | : గుప్పెడు |

### జీవామృతం తయారి:

1. ఎకరం పొలానికి ఒక డ్రమ్ములో 200 లీటర్ల నీటిని తీసుకోండి.
2. నీటితో నింపిన పై డ్రమ్ములో 10 లీటర్ల గోమూత్రాన్ని వేయండి.
3. తరువాత ఈ ద్రావణంలో 10 కిలోల ఆవు పేడ కలపండి.
4. తరువాత ఈ ద్రావణంలో 2 కిలోల బెల్లం కలపండి.
5. తరువాత ఈ ద్రావణంలో 2 కిలోల ఏదైనా పప్పుల పిండిని కలపండి .
6. ఈ ద్రావణంలో గుప్పెడు రైజోస్పియర్ మట్టిని కలపండి.
7. కర్ర సహాయంతో పైన పేర్కొన్న పదార్థాలన్నింటినీ సవ్యదిశలో బాగా కలిసేటట్లు కలపండి.
8. డ్రమ్మును జ్యూట్ బ్యాగ్‌తో ఎండ తగలకుండా కప్పి ఉంచండి.
9. నీడలో కిణ్వ ప్రక్రియ కోసం ఈ ద్రావణాన్ని నాలుగు రోజుల పాటు స్థిరంగా ఉంచండి.

### ఎలా ఉపయోగించాలి?

1. నీటిలో విలీనం చేసి పిచికారీ చేయండి.
2. సాగునీటితో పాటు పారించండి.

### జీవామృతం లాభాలు:

- దిగుబడిని పెంచే సాధనంగా పని చేయడంతో పాటు మొక్కల పెరుగుదల మరియు పుష్పించేలా ప్రోత్సహించడం (@5–10% నీటితో కలిపి పిచికారీ చేయడం)
- నేల పునరుత్పత్తి పెంచుతుంది (సాగు నీటితో పాటు పారించడం)



# ఘన జీవామృతం




## ఉపయోగించిన పదార్థాలు:

1. ఆవు పేడ :100 కిలోలు
2. ఆవు మూత్రం : అవసరం మేరకు
3. బెల్లం :1 కిలో
4. పప్పుల పిండి : 2 కిలోలు
5. రైజోస్ఫియర్ మట్టి : గుప్పెడు

## ఘన జీవామృతం తయారీ:



1. తాజాగా సేకరించిన 100 కిలోల ఆవు పేడను తీసుకుని నేలపై సన్నటి పొరలా వేయండి .
2. దానికి కొద్ది మొత్తంలో ఆవు మూత్రాన్ని కలపండి.
3. ఆవు పేడపై ఒక కిలో పప్పుల పిండి కలపండి.
4. పై మిశ్రమానికి 2 కిలోల బెల్లం కలపండి.
5. గుప్పెడు రైజోస్ఫియర్ మట్టిని కలపండి.
6. పై మిశ్రమంలో పదార్థాలన్నీ బాగా కలిసేటట్లు కలిపి బంతులు మాదిరి చెయ్యండి.
7. బంతుల మాదిరి ఘనజీవామృతాన్ని నీడపట్టులో ఆరనివ్వండి.
8. ఆరిన తర్వాత అన్ని బంతులను చూర్ణం చేసి,గోనె సంచులలో నిల్వ చేయండి.
9. ఈ ఎండిన ఘనజీవామృతం ఆరు నెలల వరకు నిల్వ చేయవచ్చు.

## ఎలా ఉపయోగించాలి?

- విత్తే సమయంలో ఎకరాకు 100 కిలోల ఎండిన ఘనజీవామృతం వెయ్యాలి.

## ఘన జీవామృతం లాభాలు:

- మట్టిలో సూక్ష్మజీవుల కార్యకలాపాలను పెంచడం ద్వారా స్థూలమైన సేంద్రియ ఎరువులు వేగంగా కుళ్ళిపోవడం ద్వారా పోషకాల లభ్యతను మెరుగుపరుస్తుంది.

# నీమాస్త్రం




### ఉపయోగించిన పదార్థాలు:

| | | |
|---|---|---|
| 1. | వేప ఆకులు | : 5 కిలోలు |
| 2. | ఆవు మూత్రం | : 5 లీటర్లు |
| 3. | ఆవు పేడ | : 1 కిలోలు |
| 4. | నీరు | : 100 లీటర్లు |

### నీమాస్త్రం తయారీ:

1. ఐదు కిలోల వేప ఆకులను తీసుకోండి లేదా ఐదు కిలోల వేప ఎండిన పండ్లను తీసుకోండి మరియు ఆకులు లేదా పండ్లను ముద్దలా చేయండి.
2. ముద్ద చేసిన వేప ఆకులు లేదా పండ్లను100 లీటర్ల నీటిలో కలపండి.
3. ఐదు లీటర్ల గోమూత్రం వేసి ఒక కిలో ఆవు పేడ కూడా కలపండి.
4. కర్రతో బాగా కలిపి మూడు రోజుల పాటు మూత పెట్టండి.
5. రోజుకు మూడుసార్లు కలపండి, మూడు రోజుల తర్వాత ఒక గుడ్డతో ద్రావణాన్ని వడకట్టండి. పంటపై పిచికారీ చెయ్యడానికి నీమాస్త్రం సిద్ధంగా ఉంది.

### ఎలా ఉపయోగించాలి?

- సిద్ధమైన నీమాస్త్రం యదావిధిగా నీరు కలపకుండా పంటపై పిచకారీ చెయ్యండి.

### నీమాస్త్రం ఉపయోగాలు:

- రసం పీల్చే కీటకాలు మరియు చిన్న గొంగళి పురుగుల నిర్వహణ కోసం వాడండి.



# బ్రహ్మాస్త్రం




ఉపయోగించిన పదార్థాలు:

| | | |
|---|---|---|
| 1. | వేప ఆకులు | : 3 కిలోలు |
| 2. | కానుగ ఆకులు | : 2 కిలోలు |
| 3. | సీతాఫలం ఆకులు | : 2 కిలోలు |
| 4. | బొప్పాయి ఆకులు | : 2 కిలోలు |
| 5. | జామ ఆకులు | : 2 కిలోలు |
| 6. | ఆవు మూత్రం | : 10 లీటర్లు |

బ్రహ్మాస్త్రం తయారీ:

1. పది లీటర్ల ఆవు మూత్రం తీసుకోండి
2. మూడు కిలోల పచ్చి వేప ఆకులను ముద్ద చేయండి.
3. రెండు కిలోల ముద్ద చేసిన కానుగ ఆకులను కలపండి.
4. రెండు కిలోల ముద్ద చేసిన సీతాఫలం ఆకులను కలపండి.
5. రెండు కిలోల ముద్ద చేసిన బొప్పాయి ఆకులను కలపండి.
6. రెండు కిలోల ముద్ద చేసిన జామ ఆకులను కలపండి.
7. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ఆవు మూత్రంలో కరిగించి మరిగించండి.
8. రెండు మూడు పొంగుల తరువాత మంట నుండి దించండి.
9. రెండు రోజులపాటు చల్లారనివ్వండి, ఆపై ద్రావణాన్ని గుడ్డతో వడగట్టండి.
10. పంటపై పిచికారీ చేయడానికి బ్రహ్మాస్త్రం సిద్ధంగా ఉంది.

ఎలా ఉపయోగించాలి?

- 2-3% బ్రహ్మాస్త్రం తీసుకుని నీటితో కలిపి పిచికారీ చేయండి

బ్రహ్మాస్త్రం ఉపయోగాలు:

- రసం పీల్చే కీటకాలు మరియు కాయ, పండ్లు తొలిచే పురుగుల నియంత్రణ కోసం వాడండి.



# అగ్నాస్త్రం




ఉపయోగించిన పదార్థాలు:

1. వేప ఆకులు : 5 కిలోలు
2. పచ్చిమిర్చి : 0.5 కిలోలు
3. వెల్లుల్లి : 0.5 కిలోలు
4. ఆవు మూత్రం : 20 లీటర్లు

అగ్నాస్త్రం తయారీ:

1. ఇరవై లీటర్ల ఆవు మూత్రం తీసుకోండి
2. ఐదు కిలోల పచ్చి వేప ఆకులను ముద్ద చేయండి.
3. అర కిలో పచ్చిమిర్చి ముద్ద కలపండి.
4. అర కిలో ముద్ద చేసిన వెల్లుల్లి కలపండి.
5. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ఆవు మూత్రంలో కరిగించి మరిగించండి.
6. మూడు నాలుగు పొంగుల తరువాత మంట నుండి దించండి.
7. రెండు రోజులపాటు చల్లారనివ్వండి, ఆపై ద్రావణాన్ని గుడ్డతో వడపోయండి.
8. పంటపై పిచికారీ చేయడానికి అగ్నాస్త్రం సిద్ధంగా ఉంది.

ఎలా ఉపయోగించాలి?

- 2–3%: అగ్నాస్త్రం తీసుకుని నీటితో కలిపి పిచికారీ చేయండి

అగ్నాస్త్రం ఉపయోగాలు:

- చెట్ల బెరడు లేదా కాండాలలో నివసించే కీటకాలకు, అన్ని రకాల కాయతొలుచు పురుగులు మరియు గొంగళి పురుగుల నియంత్రణ కోసం వాడండి.



# దశపర్ణి కషాయం




### ఉపయోగించిన పదార్థాలు:

1. వేప ఆకులు : 5 కిలోలు
2. వైటెక్స్ నెగుండో (వావిలాకు) : 2 కిలోలు
3. అరిస్టోలోచియా (ఈశ్వరి) : 2 కిలోలు
4. కారికా బొప్పాయి (బొప్పాయి) : 2 కిలోలు
5. టినోస్పోరా కార్డిఫోలియా (తిప్పతీగ): 2 కిలోలు
6. అన్నోనా స్క్వామోసా (సీతాఫలం) : 2 కిలోలు
7. పొంగామియా పిన్నాట (కానుగ) : 2 కిలోలు
8. రిసినస్ కమ్యూనిస్ (ఆముదం) : 2 కిలోలు
9. నెరియం ఇండికమ్ (గన్నేరు) : 2 కిలోలు
10. కలోట్రోపిస్ ప్రొసెరా (ఉమ్మెత్త) : 2 కిలోలు
11. పచ్చిమిర్చి పేస్ట్ : 2 కిలోలు
12. వెల్లుల్లి పేస్ట్ : 250 గ్రా
13. ఆవు పేడ : 3 కిలోలు
14. ఆవు మూత్రం : 5 లీటరు

### దశపర్ణి కషాయం తయారీ:

- పైన పేర్కొన్న ఏవైనా పది రకాల ఆకుల మిశ్రమం మరియు పేడ, మూత్రం, వెల్లుల్లి, పచ్చి మిర్చి ముద్ద తెలిపిన మోతాదులో తీసుకుని 200 లీటర్ల నీటిలో పది హేను రోజులపాటు మురగబెట్టాలి. (వేపఆకు తప్పనిసరి).
- రోజుకు మూడు–నాలుగు సార్లు క్రమం తప్పకుండా కలపండి. వడపోత తర్వాత కాషాయాన్ని సంగ్రహించండి పంటపై పిచికారీ చేయడానికి దశపర్ణి కషాయం సిద్ధంగా ఉంది. కషాయం ఆరు నెలల వరకు నిల్వ ఉంటుంది.

### ఎలా ఉపయోగించాలి?

- 2–3% దశపర్ణి కషాయం: నీటితో కలిపి పిచికారీ చెయ్యండి.

### దశపర్ణి కషాయం ఉపయోగాలు:

- అన్ని రకాల రసం పీల్చే పురుగులు మరియు గొంగళి పురుగుల నియంత్రణ కోసం వాడండి.

